# Realistic Rural Life in Vempalle Abdul Khader's Writings

## Minor Research Project Report

(2014-16)

Submitted to

ज्ञान - विज्ञानं विमुक्तये

## UGC, SERO, HYD

**By**

## E. VASU

**Lec in Telugu & Principal Investigator**

**Department of Telugu**

**Govt Degree College**

**Palamaner - 517 408, Andhra Pradesh**

# తొలిపలుకులు

పరిశోధన చేయాలంటే ఆసక్తి కావాలి. ఎంచుకొనే అంశం మీద పరిపూర్ణమైన అవగాహన రావాలి. సమాజంలో ఎన్నో సమస్యలు, రుగ్మతలు, మూఢనమ్మకాలు, జీవన విధానాలు, భిన్నమైన సంస్కృతులు ఉన్నాయి. అటువంటి సమాజాన్ని తెలుసుకోవడానికి సాహిత్యం ఒక ముఖ్యమైన ఆధారంగా చెప్పవచ్చు.

కవి తన చుట్టూ వున్న సమాజాన్ని తన రచనలు ఎంతో కొంత ప్రతిభింబిస్తాడు. ప్రాచీన కాలంలోని ఎంతోకొంత ప్రతిబింబిస్తాడు. ప్రాచీన కాలంలోని కవిత్రయం మొదలుకొని ఆధునిక కాలంలో నేటి వరకు కవులు తమ సాహిత్యంలో సమాజంలోని సమస్యలను గూర్చి ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రస్తావించారు. ముఖ్యంగా ఆధునిక కాలంలో కవులు, రచయితలు సాంఘిక సమస్యలే ఇతివృత్తంగా తమ రచనలను కొనసాగిస్తున్నారు. అటువంటి రచయితల్ని చిత్తూరు జిల్లాలో చాలామంది ఉన్నారు. వారిలో కలికిరి ప్రాంతానికి చెందిన వేంపల్లి అబ్దుల్ ఖాదర్ గారు ప్రశంసించదగ్గ వ్యక్తి.

స్వతహాగా గ్రామీణ ప్రాంతవాసియైన వేంపల్లి అబ్దుల్ ఖాదర్ గారు తన సాహిత్యంలో గ్రామీణ ప్రాంత పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు, రైతన్నకష్టాలు, వలసలు, నిరక్షరాస్యత వంటి అనేక సామాజిక సమస్యల నేపథ్యంకు సంబంధించి ప్రతిబింబించే విధంగా రాశారు. అంటే కవుల చూపు సమాజ ప్రతిబింబ, ప్రతిఫలనంమీదే ఉందని అర్థం అవుతుంది. కాబట్టి గ్రామీణ జీవణ చిత్రణ, వారి కష్టాలు, సమాజానికి తెలియజేయాలనే ఆసక్తితో "వేంపల్లి అబ్దుల్ ఖాదర్ రచనలు గ్రామీణ జీవనచిత్రణ" అనే అంశాన్ని ఎన్నుకున్నాను.

ఈ అంశం ఎన్నుకున్నాక గ్రామీణ ప్రాంతాల జీవన విధానం, రైతన్నల కష్టాలు, వారి స్థితిగతులను  ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి దానికి ఒక రూపం ఇవ్వడానికి ప్రయత్నించాను. ఇదే ఈ వ్యాసం.

ఇందులో తప్పులుంటే మన్నించి ఆదరిస్తారని ఆశిస్తూ....

**ఇ. వాసు**

# కృతజ్ఞతలు

ఈ పరిశోధనకు అవకాశం కల్పించి, ఆర్థిక సహాయాన్ని అందించిన యు.జి.సి. వారికి ప్రథమ కృతజ్ఞతలు ఈ పరిశోధన కొనసాగించడానికి నన్ను ప్రోత్సహించిన ఆచార్యులు తుమ్మల రామకృష్ణ గారికి నా నమస్యలు.

నా ఈ పరిశోధనకు సంస్థాగతమైన ప్రతి చిన్న పనికి వెంటనే స్పందించి సహాయం అందించిన మా కళాశాల అధ్యక్షులు డా.యం.డి. అజహర్‌బేగ్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

"పాయక పాకశాసనికి భారత ఘోరరణంబునందు నారాయణునట్లు" అని నన్నయ్యగారన్నట్లు నాకు ఈ పరిశోధన వ్యాసరచనలో సర్వదా సహకరించిన మా కలాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ పని ఒత్తిడిలో నా చికాకును భరించి నాకెంతగానో సహకరించిన నా అర్థాంగి ఏ.లావణ్యకు మరియు మా కుటుంబ సభ్యులకు నా నమస్సుమాంజలి.

ఇ. వాసు

# ఉపోద్ఘాతం

సాహిత్యం సామాజిక వాస్తవికతకు అద్దంపట్టి దానిని సమాజం ముందు నిలబెడుతుంది. ఆ అద్దం సమాజాన్ని స్థూలంగా కాక అందులోని లోలోతులను, చీకటికోణాలను సూక్ష్మాతి సూక్ష్మంగా స్పష్టంగా చూపుతుంది. సమాజంపట్ల మన చూపుకు ఓలో చూపునిస్తుంది. అది ఉన్న సమాజాన్ని ఉన్నత సమాజం వైపుకు నడిపిస్తుంది. ఆలోచూపునిచ్చేదే ఉత్తమసాహిత్యం.

ప్రాక్తవ మానవుడు అటవీ సంచారాన్ని వదలి తనకంటూ ఆవాసం ఏర్పరుచుకొన్నాక భూమిని, పశుసంపదను తనదన్న భావనతో లోబరుచుకొని మనుగడ సాగించడం మొదలుపెట్టాడు. అయితే ఆకాలం నుంచి ఎదుగుతూ వచ్చిన మానవుడు భూమిపైన ప్రకృతిపైన ఆధిపత్యం వహించడానికి చేసిన ప్రయత్నాలలో భాగమే వ్యవసాయం, నగర నిర్మాణం, అలా నగరాలు ఏర్పడిన తరువాత మానవుడు నాగరికుడయ్యాడు. మానవుడు నాగరికుడైన తర్వాతకూడా వ్యవసాయంను నమ్ముకొని గ్రామీణ జీవనం చాలా పెద్ద సంఖ్యలో కలదు.

వివిధ వృత్తులు సమాజానికి అవసరమయ్యాయి. సమాజాన్ని నడిపించడానికి నాయకుడి అవసరం కూడా ఏర్పడింది. శారీరకబలం అధికంగా కలిగిన వాళ్ళు నాయకత్వ బాధ్యతలు వహిస్తూ తాము పాలకులుగా చెలామణి అవసాగారు. రాజ్యాలు బలపడ్డాక వాటి ఆర్థిక సామాజిక రక్షణ కోసం ధర్మసూత్రాలు అవసరమయ్యాయి. ఆ ధర్మసూత్రాలను తయారుచేసి పాలకుణ్ణి “నా విష్ణు: పృధ్వీపతి:” అన్నస్థాయికి పెంచిన బ్రహ్మణ వర్గం ఆధిక్యం పాలకవర్గ ఆధిక్యం మీద ఆధారపడి ఎదిగింది. ఈ రకంగా విద్యాధికులైన బ్రాహ్మణులు పాలనావ్యవస్థ చేపట్టిన క్షత్రియులు, వ్యాపారాన్ని చేజిక్కించుకొన్న వైశ్యులు కృషీవలులుగా మారిన శూద్రులు అంటూ ప్రముఖంగా నాలుగు వర్గాలు ఏర్పడ్డాయి. ప్రాచీన కాలంలో ఈ విధంగా వర్ణ వ్యవస్థవున్నా నేడు అన్ని వర్గాలవారు కృషివల జీవితాన్న అనుభవిస్తున్నారు. మరియు అనేక కష్టాల కడలిని గ్రామీణ జీవితం. ఈదుతున్నారనటంలో నిజము లేకపోలేదు.

ఆంధ్ర సాహిత్యమంతా దాదాపు 15 దాకా అనువాదమేనని వేదం వేంకటరాయ శాస్త్రితో సహా పలువురు సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. నిజానికి ఈ అనువాదమనే పరిభాష తెలుగులో వాడిన వాళ్ళలో మొదటివాడు శ్రీనాధుడు. ఎందరు ఎన్ని చెప్పినా కవిత్రయ భారతాన్ని వ్యాసభారతంతో పోల్చి చూస్తే అది కేవలం అంధ్రీకరణం కాదని స్పష్టమౌతుంది. వ్యాసుడి ఇతిహాసాన్ని కవిత్రయం కావ్యేతిహాసంగా మరిచారు. తెలుగు సాహిత్యంలో ముప్పాతిక మువ్వాసంకవులు కవిత్రయం బాటలో నడిచినవారే. మూలకథానుసారంగా నడుస్తూనే తమదైన రీతిలో విన్నూత్న కావ్య రచన చేసినవారే. సాహిత్యమన్నది హృదయాహ్లాదికారిగా మాత్రమే గాకుండా బౌద్ధిక, మానసిక పరిణామానికి కారకంగానే భావిస్తూ వచ్చారు.

ఏ భాషా సాహిత్యమైనా తమ సమకాలీన జీవన చిత్రణ లేకుండా సాగదు. కవి ఎంత సృజనశాలి అయినా సమకాలీన సమాజ ప్రభావం అంతో ఇంతో అతనిమీద ఉంటుంది. నిజానికి కవుల్ని రెంధు విధాలుగా విభజించవచ్చు. సమాజం తీరులో నడుచు సమాజాన్ని ప్రతిబింబించేవాడు. సమాజాన్ని దానిలో సమస్యలు, అసమానతలు గురించి కాలానికి ఎదురీది సమాజంలో పరివర్తన తీసుకురవాడానికి యత్నించేవారు. సాధారణంగా కొద్దిమంది మాత్రమే రెండో కోవకు చెందినవారై వుంటారు. ఈ విధంగా సామాజిక సమస్యలను ఎత్తిచూపి వాటి మార్పునకు కృషి జరగేటటువంటి సాహిత్యంను చాలామంది కవులు సృష్టించారు. సామాజిక సమస్యలను గుర్తించి వాటిని తమ రచనల ద్వారా ఖండించి సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో మంది కవులు ప్రాచీనకాలం నుండి నేటి వరకు కలరు. ముఖ్యంగా ఆధునిక కాలంలో సామాజిక స్పృహతోనే చాలా వరకు రచనలు వెలువడ్డాయి. ఇటువంటి రచనలు రచించిన కవులలో చిత్తూరు జిల్లా, కలికిరి ప్రాంతానికి చెందిన “వేంపల్లి అబ్దుల్ ఖాదర్” చెప్పుకోదగిన వ్యక్తి.

పల్లెసీమలు – ప్రగతికి సోపానాలు అని ఎందరో మహనీయులు కొనియాడారు. జాతిపిత గాంధీజీగారు కూడా గ్రామరాజ్యం – రామరాజ్యం కావాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఎవరెన్ని చెప్పినా మనకు తెలిసిన సత్యము ఒకటే గ్రామాలు అభివృద్ధిలోకి వస్తే దేశం త్వరితగతిన పురోగతిని సాధిస్తుంది. కానీ నేడు గ్రామీణ జీవనం చాలా కష్టాలను అనుభవిస్తున్నారు. మనము పరిశీలిస్తే 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ గ్రామీణ జనాభా 72% సుమారు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం 68%కు తగ్గిపోయింది. సుమారు 10 సంవత్సరాల వ్యవధిలో 4% జనాభా పట్టణాలకు వలస వెళ్ళింది. దీనిని పరిశీలిస్తే పట్టణాలకు వలస వెళ్ళడానికి కారణాలు గ్రామీణ జీవనం ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా అనిశ్చిత వర్షపాతం, నీటి సమస్య, గిట్టుబాటు ధరలు లేకపోవడం, నిరుద్యోగం ఇలా అనేక సమస్యలు వెంటాడుతుంటే వారు వాటిని భరించలేక రోజు, రోజుకు వలసల సంఖ్య పెరిగిపోతున్నది.

తెలుగు సాహిత్యంలో కూడా ప్రాచీన కాలం నుండి, నేటి వరకు కర్షక జీవితం గురించి ఎంతో మంది రచనలు చేశారు. ముఖ్యంగా దువ్వూరి రామిరెడ్డి విశ్వనాథ సత్యనారాయణ, తుమ్మల వంటి వారెందరో తమ రచనా ప్రవాహాన్ని కొనసాగిస్తున్నారు. నేటి తరము కూడా ఎంతోమంది కవులున్నారు. అటువంటి వారిలో వేంపల్లి వారు ఒకరు. వేంపల్లి వారు మేఘం, చినుకు, కిరణం, ఆలోచన పల్లెరేకు మొదలగు రచనలలో గ్రామీణ జీవనంకు సంబంధించి అనేక సమస్యలు జీవన స్థితిగతులను చక్కగా వర్ణించారు. అంతేగాకుండా తన సాహిత్యం ద్వారా సమాజంలో కొంతవరకు పరివర్తన తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేశారు. ఇటువంటి వారి సాహితీకృషి వలన కొంతైనా సమాజంలో మార్పు వస్తుందని తమ రచన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.